క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నల్లగొండ : పట్టణంలోని రిజిస్ట్రేషన్ కార్యాలయం, జిల్లా పరిషత్, మున్సిపాలిటీ కార్యాలయం, క్లాక్ టవర్ సెంటర్ నుంచి రామగిరి, ఎస్పీ కార్యాలయం ప్రాంతాల్లో రోడ్డు వెడల్పు పనుల కారణంగా గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు.

పెద్ది బాలరాజుకు నివాళి

చిట్యాల : పట్టణానికి చెందిన పత్రికా విలేకరి పెద్ది నరేందర్ నేత తండ్రి బాలరాజు(79) అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని బుధవారం చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, టీ పీసీసీ మాజీ కార్యదర్శి దైద రవీందర్, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్‌లు వేర్వేరుగా సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఫీజులను నియంత్రించాలి

మునుగోడు : జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రైవేటు పాఠశాలల్లో వసూలు చేస్తున్న అధిక ఫీజులను నియంత్రించాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి తిరిపారి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం మునుగోడులోని సీపీఐ కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, ఆంజనేయులు, గోసుకొండ మల్లేష్, కట్కూరి లింగస్వామి, చింతల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించాలి


మొక్కలు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ ధనమ్మ

చిట్యాల : హరితహారం కార్యక్రమంలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని జెడ్పీటీసీ సుంకరి ధనమ్మ అన్నారు. మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆమె ఇంటింటికీ ఆరు మొక్కలను అందజేసి మాట్లాడారు. సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు పెద్దబోయిన సత్తయ్యయాదవ్, ఉప సర్పంచ్ ఉయ్యాల లింగయ్యగౌడ్, పంచాయతీ కార్యదర్శి సిద్ది వీరసోమయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ మర్రి రమేష్, వార్డు సభ్యులు యాదమ్మ, జయమ్మ, సత్తయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం


పనులను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ

కనగల్ : మండల కేంద్రంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను జెడ్పీటీసీ చిట్ల వెంకటేశంగౌడ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి చొరవతో రూ.5 లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నర్సింగ్ సునితాకృష్ణయ్యగౌడ్, ఎంపీడీఓ సోమసుందర్‌రెడ్డి, పీఆర్ ఏఈ శ్రీనివాస్, ఎస్ఐ అంతిరెడ్డి, ఉప సర్పంచ్ పెద్దులు, కొంపల్లి వెంకన్న, నీలకంఠం శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి


పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ స్వామి

మునుగోడు : బీఆర్ఎస్ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ఎంపీపీ కర్నాటి స్వామి అన్నారు. మండలంలోని జక్కలవారిగూడెం గ్రామ రైతులు వ్యవసాయ భూములకు వెళ్లే దారిలో రూ. 5 లక్షల వ్యయంతో కల్వర్టు నిర్మాణానికి బుధవారం ఆయన పనులను ప్రారంభించి మాట్లాడారు. సర్పంచ్ జక్కలి శ్రీను, వార్డు సభ్యులు, మాజీ ఎంపీటీసీ గుర్రం యాదయ్య, వార్డు సభ్యులు ఉప సర్పంచ్ జక్కలి నర్సింహ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

శాలిగౌరారం : ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన మండల కేంద్రానికి చెందిన మేకల శ్రీనివాస్ కుటుంబానికి అతడి స్నేహితులు బాసటగా నిలిచారు. మేకల శ్రీనివాస్‌తో కలిసి చదువుకున్న 2002–03 ఎస్సెస్సీ బ్యాచ్ స్నేహితులు రూ. 32 వేలను బుధవారం అర్వపల్లి మండలం వర్ధమానుకోట గ్రామంలో శ్రీనివాస్ కుమార్తెకు అందించారు. మహేశ్, శ్రీనివాస్, వెంకన్న, సోములు పాల్గొన్నారు.

నకిరేకల్ : నకిరేకల్ పట్టణంలో ఇద్దరు మృతి చెందగా వారి కుటుంబాలను కాంగ్రెస్ నేత దైద రవీందర్ పరామర్శించి రూ.12 వేలు అందజేశారు. పన్నాలగూడెంలో కందాల యాదమ్మ మృతదేహాన్ని సందర్శించి బాధిత కుటుంబానికి రూ.7 వేలు, గుండెపోటుతో మృతి చెందిన పవర్‌లూం సంఘం గౌరవ అధ్యక్షుడు దేవులపల్లి రాములు కుటుంబానికి రూ. 5వేలు అందజేశారు.

పట్టాల పంపిణీకి ఏర్పాట్లు !

- 125 గజాల వరకు ఉచితంగా క్రమబద్ధీకరణ
- దరఖాస్తులను పరిశీలిస్తున్న అధికారులు
- మునుగోడు మండల వ్యాప్తంగా 173 దరఖాస్తులు

మునుగోడు : ప్రభుత్వ భూమిలో ఇంటి నిర్మాణం చేసుకుని నివాసం ఉంటున్నవారికి ప్రభుత్వం పట్టాలు ఇచ్చేందుకు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తోంది. ప్రభుత్వ భూమిలో ఇల్లు నిర్మించుకుని పట్టాలేని యజమానులంతా 6 నెలల క్రితం జీఓ 58, 59 ప్రకారం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. ఆ దరఖాస్తులను మూడు, నాలుగు రోజులుగా రెవెన్యూ అధికారులు ఇంటింటికీ వెళ్లి తనిఖీ చేస్తున్నారు. తహసీల్దార్ రెవెన్యూ సిబ్బందితో కలిసి దరఖాస్తు చేసుకున్నవారి ఇళ్ల వద్దకు వెళ్లి నిబంధన ప్రకారం ఇంటి నిర్మాణం ఉంటే ఆ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. దీంతో ఎంతో కాలంగా పట్టాల కోసం ఎదురుచూస్తున్న పేదలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

నిబంధనలు ఇవీ...

- ☛ ప్రభుత్వ భూమిలో ఇల్లు నిర్మించుకుని ఉండాలి.
- ☛ అదే ఇంటిలో నివాసం ఉండాలి.


వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న తహసీల్దార్, సిబ్బంది

- ☛ తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండాలి.
- ☛ ఆ ఇంటికి ప్రతినెలా మంచి నీటి నల్లా బిల్లు, విద్యుత్ బిల్లులు చెల్లిస్తూ ఉండాలి.
- ☛ పట్టణ ప్రాంతంలో అయితే ఆ కుటుంబానికి ఏడాది ఆదాయం రూ. 2 లక్షల లోపు, గ్రామీణ ప్రాంతంలో అయితే రూ.1.50 లక్షల లోపు ఆదాయం కలిగి ఉండాలి.

125 గజాల వరకు ఉచితం

58, 59 జీఓ ప్రకారం 125 చదరపు గజాల లోపు ఇంటి స్థలం కలిగిన వారికి మాత్రమే ప్రభుత్వం ఉచితంగా క్రమబద్ధీకరణ చేసి పట్టాలు ఇవ్వాలని నిర్ణయించింది. 125 నుంచి 150 గజాల స్థలంలో ఇల్లు ఉంటే ఆ గ్రామంలోని భూమి మార్కెట్ విలువలో 50 శాతం నగదు ప్రభుత్వానికి డీడీ రూపంలో చెల్లించాలి. 250 నుంచి 500 గజాల వరకు ఐతే 75 శాతం, 500 గజాలకు పైబడి ఉంటే మార్కెట్ విలువ 100 శాతం చెల్లిస్తేనే ఆ ఇంటి స్థలం క్రమబద్ధీకరించి పట్టాలు అందించనున్నారు. మునుగోడు మండల వ్యాప్తంగా 26 గ్రామాల్లో మొత్తం 173 మంది దరఖాస్తు చేసుకోగా ఇప్పటివరకు 35 దరఖాస్తులను పరిశీలించి ఆన్‌లైన్‌లో అప్‌లోడు చేసినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

నిబంధనల ప్రకారం ఉంటే పట్టాలు ఇస్తాం



ప్రభుత్వం తీసుకొచ్చిన 58, 59 జీఓ నిబంధనల ప్రకారం ఇంటి నిర్మాణం ఉంటే ఆ ఇంటి యజమాని ప్లాటు క్రమబద్ధీకరించి పట్టాలు ఇస్తాం. ఆ భూమి తప్పనిసరిగా ప్రభుత్వ భూమి అయి ఉండి అందులో నివాసం ఉంటూ నల్లా, కరెంట్ బిల్లులు చెల్లిస్తూ ఉండాలి. 125 గజాల లోపు మాత్రమే ఉచితం. ఆపై ఉంటే మార్కెట్ విలువ ప్రకారం ప్రభుత్వానికి నగదు చెల్లించాలి. ఇప్పటి వరకు 35 దరఖాస్తులను పరిశీలించాం.

–ఎస్. నరేష్, తహసీల్దార్

తడి, పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలి


సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్

నల్లగొండ టూటౌన్ : తడి, పొడిచెత్త, హానీకరమైన చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాల్లోని సిబ్బందికి అందించాలని మున్సిపల్ కమిషనర్ కేవీ. రమణాచారి అన్నారు. బుధవారం పానగల్ సమీపంలోని మున్సిపాలిటీకి చెందిన రిసోర్స్ పార్క్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రతిరోజు 95 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు వెలువడుతున్నట్లు తెలిపారు. 20 ఎకరాల్లో ఉన్న డంపింగ్ యార్డును రిసోర్స్ పార్కుగా మార్చినట్లు పేర్కొన్నారు. తడి చెత్తను వర్మీ కంపోస్ట్‌గా, పొడి చెత్తతో రీ సైక్లింగ్ ప్రాసెస్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ నాగిరెడ్డి, డీఈ అశోక్, ఏఈ రవీందర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు శంకర్, నాగరాజు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

365 రోజులకు చేరిన మీల్స్ ఆన్ వీల్స్


అల్పాహారం పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నల్లగొండ టౌన్ : ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలోని మాతాశిశు ఆరోగ్య కేంద్రం ఆవరణలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమం బుధవారం 365 రోజులకు చేరుకుందని లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ మల్టీపుల్ కౌన్సిల్ చైర్మన్ తీగల మోహన్‌రావు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా రోగుల సహాయకులకు ఉచితంగా అల్పాహారం అందిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా 104 మంది దాతలు ముందుకు రావడానికి సహకరించిన లయన్ గట్టుపల్లి రవీందర్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యారాల ప్రభాకర్‌రెడ్డి, కోడె సతీష్‌కుమార్, కోఆర్డినేటర్ డాక్టర్ పుల్లారావు, సహాయ కోఆర్డినేటర్ బండా సాగర్‌రెడ్డి, దుబ్బాక వెంకట్‌రెడ్డి, రీజియన్ పర్సన్ గట్టుపల్లి అశోక్‌రెడ్డి, వెంకన్న, ఎర్రమాద శ్రీనివాస్, అయితగోని మోహన్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి కృషి


చిన్నారులకు అక్షరాలు దిద్దిస్తున్న ఎంపీపీ

నార్కట్‌పల్లి : అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని అంగన్‌వాడీ భవనంలో జెడ్పీ నిధులు రూ.3 లక్షల వ్యయంతో పెయింటింగ్, వివిధ రకాల బొమ్మలు, మండల పరిషత్ నిధులు రూ.2 లక్షలతో ప్రహరీ బాత్‌రూమ్ ఏర్పాటు చేశారు. ఆయా అభివృద్ధి పనులను బుధవారం ఎంపీపీ ప్రారంభించి మాట్లాడారు. త్వరలో మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో పెయింటింగ్ వేయించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాలు దిద్దించారు. సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ పుల్లెంల ముత్తయ్య, వార్డు సభ్యులు ఏసు, రాజశేఖర్‌రెడ్డి, మహేష్, శ్రీను, భాస్కర్‌రెడ్డి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు సరిత, అంజమ్మ, అంగన్‌వాడీ టీచర్లు సునిత, లోడంగి లక్ష్మి, వేముల లక్ష్మి, ఉమమహేశ్వరి, నీలిమ పాల్గొన్నారు.

నేడు ప్రవేశ పరీక్ష

మర్రిగూడ : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 6వ తరగతిలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు నేడు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ ఎస్.శివస్వరూపరాణి తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షకు హాజరు కావాలని సూచించారు.

బీసీ సెల్ అధ్యక్షుడిగా వెంకన్న

రామగిరి(నల్లగొండ) : తిప్పర్తి మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడిగా కొమ్ము వెంకన్న నియమితులయ్యారు. బుధవారం వెంకన్నకు జిల్లా అధ్యక్షుడు జిల్లెపల్లి పరమేష్ నియామక పత్రాన్ని అందజేశారు.

నీరా ప్రాజెక్టులు ఏర్పాటు చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న వీరస్వామి

నల్లగొండ టౌన్ : గీత కార్మికులను ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం ప్రతి జిల్లాలో నీరా ప్రాజెక్టులు ఏర్పాటు చేయాలని తెలంగాణ గీత పనివారల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పబ్బు వీరస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సంఘం కార్యాలయంలో జరిగిన జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడారు. నీరా ప్రాజెక్టును ఒక్క హైదరాబాద్‌కు మాత్రమే పరిమితం చేయడం సరికాదన్నారు. గీత కార్మికుల సంక్షేమం కోసం వెయ్యి కోట్లతో సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. చెట్లు ఎక్కే యంత్రాలను గీత కార్మికులకు ప్రభుత్వం ఉచితంగా అందించాలన్నారు. యాభై సంవత్సరాలు దాటిన కార్మికుడికి నెలకు రూ.5 వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడిగె సైదులు, సహాయ కార్యదర్శి పల్లె శంకర్, కుంభం జయరాములు, పాండరి, గంటా నగేష్, కృష్ణ, భిక్షం, గోవిందు పాల్గొన్నారు.

మర్రిగూడ ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం !

మర్రిగూడ : ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డికి మండలంలోని పలు గ్రామాల ఎంపీటీసీలతో అసమ్మతి సెగ మొదలైంది. వారం రోజుల నుంచి అంతర్గతంగా చర్చలు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఎంపీటీసీలను ఎంపీపీ పట్టించుకోకపోవడంతో అవిశ్వాస తీర్మానం పెట్టాలని భావిస్తున్నట్లు సమాచారం. ఎంపీపీ అధికార బీఆర్ఎస్ పార్టీ అయినప్పటికీ ఆయన వ్యవహార శైలిపై ఆ పార్టీ ఎంపీటీసీలు అసంతృప్తితో ఉన్నారు. పార్టీలకు అతీతంగా వ్యవహరించి ఎంపీపీని పదవి నుంచి వైదొలగించే విధంగా కసరత్తులు ముమ్మరంగా జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే క్యాంపు రాజకీయాలు మొదలయ్యాయని, అందులో తిరగండ్లపల్లి, దామెరభీమనపల్లి, మర్రిగూడ, రాంరెడ్డిపల్లి, శివన్నగూడ, కుదభాక్షపల్లి, అంతంపేట, లెంకలపల్లి గ్రామాలకు చెందిన 8 మంది ఎంపీటీసీలు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. మండల వ్యాప్తంగా 11 ఎంపీటీసీ స్థానాలు ఉండగా ప్రస్తుతం ఎంపీపీ స్థానమైన వట్టిపల్లి, యరగండ్లపల్లి, నామాపురం గ్రామాల ఎంపీటీసీలు క్యాంపునకు దూరంగా ఉన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి


కట్టంగూర్ : సభ్యత్వ నమోదును ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్

చిట్యాల : పీఆర్‌టీయూ టీఎస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ అన్నారు. వెలిమినేడు గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్‌లో బుధవారం పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాలం నారాయణరెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షుడు ఓరుగంటి శ్రీనివాసులు, మాజీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలుముల బాల్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోలి స్లీవమ్మ పాల్గొన్నారు.

నకిరేకల్ : నకిరేకల్‌లోని జెడ్పీ హైస్కూల్‌లో పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బుధవారం మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ ప్రారంభించారు. సంఘం మండల అధ్యక్షురాలు కడారి అనిత, జిల్లా ప్రధాన కార్యదర్శి కాలం నారాయణ, జిల్లా గౌరవాధ్యక్షుడు ఓరుగంటి శ్రీనివాస్, నిరంజన్‌రెడ్డి, మండల కార్యదర్శులు కందాల చంద్రారెడ్డి, సునిత తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ ప్రారంభించారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాలం నారాయణరెడ్డి, కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, బండ రమేష్‌రెడ్డి, అంబటి అంజయ్య, వెంకటమోహన్, రాధాకిషన్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నిమ్మనగోటి వెంకటరమణ, సట్టు గోపి, వెంకట్‌రెడ్డి, ధనుంజయ్, రాజశేఖర్, హెచ్ఎం రంగరాజు జ్యోతి పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు

నార్కట్‌పల్లి : మండల కేంద్రంలోని హైస్కూల్‌లో పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాలం నారాయణరెడ్డి బుధవారం ప్రారంభించారు. జిల్లా గౌరవాధ్యక్షుడు ఓరుగంటి శ్రీనివాసులు, బసిరెడ్డి రవీందర్‌రెడ్డి, కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, మండల అధ్యక్షుడు సూదిరెడ్డి రవీందరరెడ్డి, ప్రధాన కార్యదర్శి చిక్కుల మదనయ్య తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు : మునుగోడు, చీకటిమామిడి, కొంపల్లి, పులిపలుపుల పాఠశాలల్లో పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సంఘం మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం చెన్నకేశవరెడ్డి బుధవారం ప్రారంభించారు. మండల అధ్యక్షుడు యూసుఫ్‌పాష, మోహన్‌రావు, కళావతి, శంకర్, శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, మాధవరెడ్డి, నాగేశ్వర్‌రావు, వంశీకృష్ణ, పుష్పమాల పాల్గొన్నారు.

8 నుంచి ఆర్ట్ ఆఫ్ లివింగ్ తరగతులు

చిట్యాల : ఈ నెల 8 నుంచి నాలుగు రోజుల పాటు ఆరెగూడెం గ్రామంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆర్గనైజింగ్ ఆధ్వర్యంలో హ్యాపీనెస్ ప్రోగ్రాం, యోగా, సుదర్శన క్రియ శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఆర్ట్ ఆఫ్ లివింగ్ జిల్లా కో ఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు తెలిపారు. మండలంలోని ఆరెగూడెం గ్రామంలో శిక్షణ కార్యక్రమాల ప్రచార కరపత్రాలను బుధవారం ఆయన విడుదల చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తిరుమలయ్య, లింగస్వామి, నర్సింహ, రాములు, రాంబాబు, మురళి తదితరులు పాల్గొన్నారు.

బోధి యోగా, ఫిట్‌నెస్ సెంటర్ ప్రారంభం


సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నిర్వాహకులు, కాలనీవాసులు

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో బోధి యోగా అండ్ ఫిట్‌నెస్ సెంటర్‌ను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకురాలు నామిరెడ్డి సుష్మ మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం కోసం ప్రత్యేకంగా యోగా సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఏచూరి శైలజ శ్రీనగర్ కాలనీ, రాక్‌హిల్స్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం


రోడ్డు విస్తరణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

చండూరు : మునుగోడు నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. చండూరు మున్సిపల్ కేంద్రంలో రూ.30 కోట్ల నిధులతో రోడ్డు విస్తరణ పనులను బుధవారం ఆయన ప్రారంభించారు. అంగడిపేటలో డ్రెయినేజీ పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నిక సమయంలో ఇచ్చిన హామీలో భాగంగా రోడ్డు విస్తరణ పనులను ప్రారంభించామన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో 38 బీటీ రోడ్లకు రూ.74 కోట్ల పైచిలుకు నిధులను ముఖ్యమంత్రి కేసీఆర్ విడుదల చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, కౌన్సిలర్లు అన్నపర్తి శేఖర్, కోడి వెంకన్న, యాదయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న, పట్టణ అధ్యక్షుడు భూతరాజు దశరథ, నాయకులు గుర్రం వెంకటరెడ్డి, ఉజ్జిని అనిల్ రావు తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ

కట్టంగూర్ : మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాల ఎదురుగా కల్మెర రోడ్డు వెంబడి ఉన్న మిషన్ భగీరథ పైపు లైను లీకేజీ కావడంతో కృష్ణా జలాలు వృథాగా పోతున్నాయి. నల్లగొండ నుంచి కట్టంగూర్ మీదుగా శాలిగౌరారం, గుండాల మోత్కూరు గ్రామాలకు వెళ్లే మిషన్ భగీరథ పైపులైన్ కింది భాగంలో లీకేజీ కావడంతో మంచినీళ్లు కలుషితమవుతున్నాయి. నల్లగొండ మండలం దండెంపల్లి సమీపంలో ఉన్న కాలువ వద్ద పైపులైను మరమ్మతులకు గురవడంతో 12 రోజులుగా మంచినీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో అధికారులు నూతన పైపు లైను ఏర్పాటు చేసి బుధవారం నీటి సరఫరాను పునరుద్ధరించారు. సంబంధిత అధికారులు స్పందించి లీకేజీ అయిన ప్రాంతంలో వెంటనే మరమ్మతులు చేపట్టి నీటిని సక్రమంగా సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

విద్యుత్ కోతలపై రైతుల ఆందోళన

శాలిగౌరారం : మండలంలోని తుడిమిడి గ్రామంలోగల నాలుగు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు విద్యుత్ సరఫరా నిలిపివేయడాన్ని నిరసిస్తూ రైతులు బుధవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తుడిమిడి గ్రామానికి చెందిన నాలుగు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు వచ్చే విద్యుత్ సరఫరాను వారం రోజులుగా తరచూ నిలిపివేస్తుండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. ఆయా ట్రాన్స్‌ఫార్మర్ల పరిధిలో సుమారు 40 మంది రైతులు ఉన్నారని, విద్యుత్ సరఫరాలో అంతరాయం వల్ల నార్లు కూడా పోసుకోలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా చూడాలని విద్యుత్ అధికారులను కోరారు. ఈ విషయంపై విద్యుత్ ఏఈ శ్రీధర్‌ను ‘సాక్షి’ వివరణ కోరగా వర్షం వచ్చినప్పుడు విద్యుత్ లైన్‌లో ట్రిప్ జరిగి సరఫరా నిలిచిపోతోందన్నారు. తమ సిబ్బందితో తనిఖీలు చేపట్టి 11 కేవీ లైన్‌లో ఇన్సులేటర్లు పగిలినట్లు గుర్తించి సరిచేశామన్నారు.

విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి


వినతిపత్రం ఇస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

నల్లగొండ టౌన్ : ప్రభుత్వ నిబంధనలు పాటించని కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం ఏఐఎస్ఎఫ్ ప్రతినిధులు విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఏడీ రామాచారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో అనేక కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నాయన్నారు. వినోద్, వంశీ, శశిధర్, వినయ్ పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీ మండల అధ్యక్షుడిగా రాములు


నియామకపత్రం అందజేస్తున్న నాయకులు

మర్రిగూడ : ఐఎన్‌టీయూసీ మండల అధ్యక్షుడిగా మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన కొన్రెడ్డి రాములును ఎన్నుకున్నారు. నియోజకవర్గ అధ్యక్షుడు బడే సాబ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఎండి.రఫి, ప్రధాన కార్యదర్శి సైదాచారి బుధవారం రాములుకు నియామక పత్రాన్ని అందజేశారు. నియోజకవర్గ సహాయ కార్యదర్శి పోతురాజు ఆంజనేయులు, సైదులు, మల్లేష్‌యాదవ్, అశోక్‌యాదవ్ పాల్గొన్నారు.

బాలికలకు పాదపూజ

నార్కట్‌పల్లి : యువ సంఘర్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం నార్కట్‌పల్లి హైస్కూల్‌లోని బాలికలకు పాదపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు అనుమోజు రామాచారి మాట్లాడుతూ విద్యార్థులు వారి తల్లిదండ్రులను, గురువులను గౌరవిస్తూ ఆరోగ్యవంతమైన సమాజం కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత, రామస్వామి, వైద్యం శ్రీను తదితరులు ఉన్నారు.


పాదపూజ చేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

నిరుపయోగంగా ఫారెస్ట్ కార్యాలయం


నిరుపయోగంగా ఉన్న భవనం

నార్కట్‌పల్లి : మండల కేంద్రంలోని ఫారెస్ట్ బీట్ కార్యాలయం కొన్నేళ్లుగా నిరుపయోగంగా ఉంటోంది. 1999లో ఈ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఫారెస్ట్ అధికారులు ఈ కార్యాలయం నుంచి విధులు నిర్వర్తించకపోవడంతో భవనం నిరుపయోగంగా ఉంటోంది. భవనం చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగి కార్యాలయ ఆవరణ అపరిశుభ్రంగా మారింది. ఫారెస్ట్ శాఖకు మండల కేంద్రంలో రేంజ్ కార్యాలయం ఉన్నా సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కారణంగా భవనం నిరుపయోగంగా మారిందని ప్రజాప్రతినిధులు పేర్కొంటున్నారు. సంబంధిత శాఖ ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేసి నార్కట్‌పల్లిలోని కార్యాలయం నుంచి అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించేలా చూడాలని మండలంలోని ప్రజలు కోరుతున్నారు.

● ప్రమాణ స్వీకారం


జిల్లా కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేస్తున్న టీడీపీ నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ నూతన కమిటీ సభ్యులు

కొనసాగుతున్న రిలే దీక్ష

మునుగోడు : మండలంలోని కిష్టాపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఫార్మా కంపెనీ పనులు వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ చేపడుతున్న రిలే నిరాహార దీక్ష బుధవారం 76వ రోజు కొనసాగింది. దీక్షలో ఆ గ్రామానికి చెందిన కిరాణ దుకాణాల సంఘం సభ్యులు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భీమనపల్లి సైదులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఈటలను కలిసిన బీజేపీ నాయకులు


ఈటల రాజేందర్‌ను సన్మానిస్తున్న నాయకులు

నల్లగొండ టూటౌన్ : బీజేపీ ఎన్నికల కమిటీ చైర్మన్‌గా నియమితులైన ఈటల రాజేందర్‌ను బుధవారం హైదరాబాద్‌లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి, డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి, కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి, కంకణాల నివేదితరెడ్డి, నిమ్మల రాజశేఖర్‌రెడ్డి, పాలకూరి రవిగౌడ్ కలిసి ఘనంగా సత్కరించారు. ఎన్నికల కమిటీ చైర్మన్‌గా నియామకం కావడంపై అభినందనలు తెలియజేశారు.

సీసీ కెమెరాలు బహూకరణ

చండూరు(గట్టుప్పల్) : గట్టుప్పల్ మండల కేంద్రంలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలకు పూర్వ విద్యార్థి గంజి రామకృష్ణ బుధవారం సీసీ కెమెరాలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో బావండ్ల శ్రీనివాస్, శ్యాం ప్రసాద్ , రవి తేజ, సిబ్బంది పాల్గొన్నారు.